సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | ఆదివారం 21 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 265
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత.. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు



న్యూఢిల్లీ, సెప్టెంబర్20(సాక్ష్యం): మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మిగతా 3 లో..

## దేశం విడిచి వెళ్లండి

### సిరియన్లకు అమెరికా హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబర్20(సాక్ష్యం): అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న 2 లో

## మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం సమీక్ష

### 23న మేడారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి 2 లో

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

### పలు విమానాలు రద్దు..కొన్ని ఆలస్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్20(సాక్ష్యం): లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు 2 లో

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

### మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి 2 లో

# భారమైన హెచ్1బీ వీసా



భారత్‌పై అమెరికా భారీ సుంకాల తర్వాత మరోసారి పిడుగు లాంటి వార్త . అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్ 1 బి వర్కర్ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్లు ఫీజు చెల్లించాలన్న ఉత్తర్వులపై సంతకం చేసేశారు. ఇది భారతీయులపై పెద్ద ప్రభావం చూపుతుంది. వారు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. గతంలో ఇది 1500 డాలర్లు మాత్రమే ఉండేది. భారత్ పై ఇది అదనపు భారమే అని చెప్పాలి. ఎందుకంటే అత్యధికంగా హెచ్ 1 బి వీసా 71 శాతం భారత్‌కే గతంలో దక్కాయి. విదేశీయులకు ఉద్యోగాలు ఇచ్చే బదులు స్థానిక యువతకు నైపుణ్యం పెంచి ఉపాధి కల్పించాలని ట్రంపు పిలుపునిచ్చారు.

- భారతీయ ఇంజినీర్లకు ట్రంప్ భారీ షాక్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం
- హెచ్1బీ వీసా ఫీజు రూ.88లక్షలకు పెంపు
- కొత్త దరఖాస్తులకు మాత్రమే నిబంధన వర్తింపు
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయంపై భారతీయుల్లో ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబర్20(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను మిగతా 2 లో..

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

### ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

గాంధీనగర్, సెప్టెంబర్20(సాక్ష్యం): హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని మిగతా 2 లో..

## దిగ్గజ సంస్థలకు శరాఘాతం

- ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ
- అమెరికన్లనే నియంచుకోండి
- ఐటి కంపెనీలకు హోవర్డ్ సూచన
- మండిపడుతున్న నెటిజన్లు

వాషింగ్టన్, సెప్టెంబర్20(సాక్ష్యం): హెచ్-1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్-1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. మిగతా 2 లో..

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

### అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్20(సాక్ష్యం): హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా మిగతా 2 లో..

## వీసా ధరలు విపరీతంగా పెంపు

- మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా
- వీసా ధరల పెంపు మోడీదే పాపం
- కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్20(సాక్ష్యం): హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు మిగతా 3 లో..

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- మిగతా 3 లో..

# స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం!?

- కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం!
- మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ
- బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక ఎన్నికల నిర్వహణపై శనివారం అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. దాదాపు గంటపాటు కొనసాగిన సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకున్నట్టు సమాచారం. ప్రభుత్వ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించినట్టుగా మిగతా 3 లో..



## రాష్ట్రంలో సిబ్బంది నియామకం చేపటాలి


- న్యాయవ్యవస్థకు మౌలిక వసతులు కల్పించండి
- చీఫ్ జస్టిస్ అపరేష్‌తో సిఎం రేవంత్ భేటీ
- కోర్టు భవనాలు, మౌలిక వసతులపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, మిగతా 3 లో..

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ పల్లెల్లో సందడేసందడి

- రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు
- రాష్ట్రస్థాయి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాట్లు
- బతుకమ్మ సంబురాల షెడ్యూల్ విడుదల



నిజామాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం మిగతా 2 లో..

# సంపాదకీయం

## పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷- కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

# భారమైన హెచ్1బీ వీసా

మొదటిపేజీ తరువాయి..

అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## దిగ్గజ సంస్థలకు శరాఘాతం

మొదటిపేజీ తరువాయి..

ఇన్ఫోసిస్, విప్రో, -టె-క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి. ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ-కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శుభకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1 బి వీసాల నియమాలను మార్చారు. ఈ సందర్భంగా యూఎస్ కామర్స్ సెక్రెటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఐటీ కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని సూచించారు. పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందే అని పేర్కొన్నారు. కేవలం అత్యుత్తమ విలువైన వ్యక్తులు మాత్రమే యూఎస్ లో అడుగు పెట్టాలని తెలిపారు. హెచ్1-బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులేనని, హోవర్డ్ వ్యాఖ్యలు తమ దేశాన్ని అవమానించే విధంగా ఉన్నాయని సోషల్ మీడియాలో నెటిజన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అయితే, అమెరికా వీసా నిబంధనల్లో డొనాల్డ్ ట్రంప్ మళ్లీ మార్పులు చేశాడు. వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశాడు. వీసా లాటరీ సిస్టమ్‌ను అమెరికా తొలగించడంతో.. భారత్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ చర్య అమెరికాలోని వర్క్ వీసాలపై భారతీయ కార్మికులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

మొదటిపేజీ తరువాయి..

తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

మొదటిపేజీ తరువాయి..

భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి..

కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని.. ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు.

## దేశం విడిచి వెళ్లండి

మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు- అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ- అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాప్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.

## మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్క సారలమ్మ పూజారులను సీఎం సంప్రదించనున్నారు. ఆ తర్వాత పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో ఆలయ అభివృద్ధిపై డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేస్తారు.ఈ మేరకు శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం అధికారులకు సమీక్ష నిర్వహించారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు



చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ప్రభుత్వం అనుకున్నట్టు తెలిపారు. గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని, ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అయితే 23న సోమవారం సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు కూడా మేడారం వెళ్లనున్నారు. అక్కడి వెళ్లిన తర్వాత మేడారం జాతర పనులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు దట్టమైన అటవీ ప్రాంతం జల్లెడ పడుతుండగా, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ నెల 16నే సీఎం రేవంత్ మేడారంలో పర్యటించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల పర్యటన వాయిదా పడింది. తాజాగా శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నెల 23న మేడారం వెళ్లేందుకు సీఎం షెడ్యూల్ ఖరారైంది.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

మొదటిపేజీ తరువాయి..

సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు- తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం!?

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. సెప్టెంబరు నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సీఎంతో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విధితమే. కానీ ఎన్నికల నిర్వహణకు బీసీ రిజర్వేషన్ల అమలు ప్రధాన అంశంగా మారింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు ఇప్పటి వరకు గవర్నర్ ఆమోద ముద్ర వేయకపోవడం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్ల మొత్తం 50 శాతానికి మించవద్దనే నిబంధనలున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ సర్కారు గత ఏడాది ఫిబ్రవరి నెల నుంచి కసరత్తు చేస్తోంది. కులగణన అనంతరం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశం పెట్టి, బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పార్లమెంటు లోపల, బయటా పలు నిరసన కార్యక్రమాలను కూడా చేపట్టింది. అయినా ప్రయోజనం లేకుండాపోవడంతో ఆర్డినెన్స్ తీసుకొచ్చి రాష్ట్ర గవర్నర్‌కు పంపగా ఆమోదించకుండా ఆయన రాష్ట్రపతికి పంపించారు. దీంతో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికలపై ఉన్న 50శాతం సీలింగ్‌ను ఎత్తివేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్‌కు పంపగా ఇప్పటి వరకు దానిపై కూడా ఎలాంటి పురోగతి లేదు. బిల్లును ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశమనేది కీలకంగా మారింది. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుని ఆ సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇవాళ జరిగిన కీలక సమావేశంలో రిజర్వేషన్లు, ఎన్నికల అంశంపై చర్చించినట్లుగా సమాచారం. సుమారు గంట పాటు జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత.. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు




మొదటిపేజీ తరువాయి..

మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

### రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.

## చాబహార్ పోర్టులో కార్యకలాపాలపై ఆంక్షలు

వాషింగ్టన్, సెప్టెంబర్20(సాక్ష్యం): అణుకార్యక్రమాలతో ముందుకెళుతున్న ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడి చాబహార్ పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ సహా పలు దేశాలకు 2018లో ఇచ్చిన మినహాయింపులను రద్దు చేసేందుకు నిర్ణయించినట్టు- ప్రకటించింది. ఇరాన్ ఫ్రీడమ్ అండ్ కౌంటర్ ప్రొలిఫిరేషన్ యాక్ట్ (ఐఎఫ్‌సీఏ) కింద అప్పట్లో అమెరికా ఈ మినహాయింపులను ఇచ్చింది. దీని ప్రకారం, పోర్టు నిర్మాణం, ఇతర కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ అనుమతి పొందింది. ఇరాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- అమెరికా రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మినహాయింపుల రద్దు తరువాత ఇరాన్‌తో లావాదేవీలు జరిపే దేశాలపై ఐఎఫ్‌సీఏ కింద ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. ఇరాన్ మిలిటరీ కార్యకలాపాలకు నిధులందే అక్రమ మార్గాలన్నిటినీ మూసివేయడమే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. అఫ్ఘానిస్థాన్, సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు పాక్ మీదుగా ఉన్న మార్గానికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య సముద్ర మార్గాన్ని భారత్ ఎంచుకున్న విషయం తెలిసిందే. ఇరాన్ మీదుగా అఎ÷-ఘానిస్థాన్, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు చాబహార్ పోర్టును అభివృద్ధి చేస్తోంది మినహాయింపుల ఉపసంహరణతో భారత్‌కు చిక్కులు తప్పేలా లేవు. చాబహార్ పోర్టును 10 ఏళ్ల పాటు- నిర్వహించేందుకు భారత్ గతేడాది ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. విదేశీ పోర్టు నిర్వహణకు సంబంధించి భారత్ కుదుర్చుకున్న తొలి అగ్రిమెంట్ ఇది. ఈ ఒప్పందం ప్రకారం ఇండియన్ పోర్ట్స్ గ్లోబల్ లిమి-టె-డ్ 120 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు సిద్ధమైంది.

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

హైదరాబాద్, సెప్టెంబర్20(సాక్ష్యం): మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

మొదటిపేజీ తరువాయి..

బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు. హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశాధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి..

చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి.

## రాష్ట్రంలో సిబ్బంది నియామకం చేపటాలి

జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు



చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయ బడుతున్నది ఏమిటంటే, నా క్లయింట్ శ్రీ.చక్రాల **వేణు కుమార్** మచ్చ బొల్లారం గ్రామం, జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ & మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వద్ద సర్వే నం. 135లోని 125 చ.గజాలలో ఉన్న ఇంటి నం. 2-5-40/2 యొక్క యజమాని అని, ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు తెలియజేయవలసినది ఏమిటంటే, ఒరిజినల్ రిజిస్టర్డ్ సింపుల్ మార్ట్‌గేజ్ డీడ్ (స్వాధీనం లేకుండా) డాక్ నం. 2656/15 తేదీ.01/07/15 మరియు డాక్ నం. 4675/21 తేదీ.12/07/21తో కూడిన సాధారణ తనఖా దస్తావేజు విడుదల, రెండూ పైన పేర్కొన్న ఆస్తి కోసం SRO వల్లభనగర్‌లో నమోదు చేయబడ్డాయి మరియు సరిహద్దుగా **ఉత్తరం:** 20 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇంటి నం. 2-5-40/2 భాగం, **తూర్పు:** ఇంటి నంబర్. 2- 5-40 **పడమర:** ఇంటి నంబర్. 2-5-40/3, కనిపించడం లేదు / పోయినవి మరియు దొరకడం లేదు.

ఏదైనా వ్యక్తి(లు) పేర్కొన్న ఆస్తిలో ఏదైనా హక్కు, టైటిల్ లేదా అభ్యంతరం కలిగి ఉంటే 15 రోజులలోపు అన్ని అసలు పత్రాలతో కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, మరియు ఆ తర్వాత ఏ రకమైన క్లెయిమ్ లేదా అభ్యంతరం ఏ విధంగానూ స్వీకరించబడదు.

**బి. నాగేందర్ రావు,**
B.Sc., DPM.,LLB
**అడ్వొకేట్ & నోటరీ**
**ఆఫీస్: 128/సి, ఎస్.ఆర్. నగర్ కాలనీ**
**హైదరాబాద్ - 500 038,**
**తెలంగాణ రాష్ట్రం**
**(మొబైల్) : 9391011961**


### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయ బడుతున్నది ఏమిటంటే, నా క్లయింట్ శ్రీ.చక్రాల **వేణు కుమార్** మచ్చ బొల్లారం గ్రామం, జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ & మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వద్ద సర్వే నం. 135లోని 125 చ.గజాలలో ఉన్న ఇంటి నం. 2-5-40/2 యొక్క యజమాని అని, ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు తెలియజేయవలసినది ఏమిటంటే, ఒరిజినల్ రిజిస్టర్డ్ సింపుల్ మార్ట్‌గేజ్ డీడ్ (స్వాధీనం లేకుండా) డాక్ నం. 2656/15 తేదీ.01/07/15 మరియు డాక్ నం. 4675/21 తేదీ.12/07/21తో కూడిన సాధారణ తనఖా దస్తావేజు విడుదల, రెండూ పైన పేర్కొన్న ఆస్తి కోసం SRO వల్లభనగర్‌లో నమోదు చేయబడ్డాయి మరియు సరిహద్దుగా **ఉత్తరం:** 20 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇంటి నం. 2-5-40/2 భాగం, **తూర్పు:** ఇంటి నంబర్. 2- 5-40 **పడమర:** ఇంటి నంబర్. 2-5-40/3, కనిపించడం లేదు / పోయినవి మరియు దొరకడం లేదు.

ఏదైనా వ్యక్తి(లు) పేర్కొన్న ఆస్తిలో ఏదైనా హక్కు, టైటిల్ లేదా అభ్యంతరం కలిగి ఉంటే 15 రోజులలోపు అన్ని అసలు పత్రాలతో కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, మరియు ఆ తర్వాత ఏ రకమైన క్లెయిమ్ లేదా అభ్యంతరం ఏ విధంగానూ స్వీకరించబడదు.

**బి. నాగేందర్ రావు,**
B.Sc., DPM.,LLB
**అడ్వొకేట్ & నోటరీ**
**ఆఫీస్: 128/సి, ఎస్.ఆర్. నగర్ కాలనీ**
**హైదరాబాద్ - 500 038,**
**తెలంగాణ రాష్ట్రం**
**(మొబైల్) : 9391011961**


### Indian Bank — పీర్జాదిగూడ బ్రాంచ్

9-64/1/ఎ, హనుమాన్ నగర్ బస్టాప్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడిపల్లి మం॥, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా

**(అనుబంధము-4-ఎ) (రూల్ 9(1)లోని నిబంధనలు చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)లోని నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **ఇండియన్ బ్యాంక్, పీర్జాదిగూడ బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారి అధీకృత అధికారి ద్వారా భౌతికముగా/నిర్మాణాత్మకముగా (లాంఛనముగా) (ఏది వర్తిస్తే అది) స్వాధీనము చేసుకొని **మెస్సర్స్ ఇందిరమ్మ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ టి. జగదీష్,** ప్లాట్ నెం. ఎ-20/1/పి2, రోడ్ నెం. 1, టిఎస్ఐఐసి, ఐడిఎ నాచారం, ఉప్పల్ మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500076 **(రుణగ్రహీత) మరియు శ్రీమతి టి ఇందిరమ్మ (హామీదారు),** ఇంటి నెం. 7-113/101, భావన రెసిడెన్సీ, మధురాపురి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060 (రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా) నుండి **ఇండియన్ బ్యాంక్, పీర్జాదిగూడ బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన రుణ బకాయి మొత్తము **తేది: 16.09.2025 నాటికి రూ. 69,89,469/- (రూపాయలు అరవై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల అరవై తొమ్మిది మాత్రమే)** లను తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన తేది: 07.10.2025న అమ్ముటకు నిర్ణయించినారు.

ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకమునకు ఉద్దేశించిన ఆస్తి యొక్క పూర్తి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

**ఆస్తి వివరణాత్మక వివరణ:** ఎస్ఆర్ఓ చంపాపేట్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ క్రింద (ఇంతకుముందు నాదెర్‌గుల గ్రామ పంచాయతీ), బాలాపూర్ రెవెన్యూ మం॥ (ఇంతకుముందు సరూర్‌నగర్ మం॥), నాదెర్‌గుల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 793, 794, 795, 796, 803, 804, 807 మరయు 805 లలో 200 చ॥గ॥లు దానికి సమానమైన 167.23 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 94 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 93, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 95.

| | |
|---|---|
| **ఆస్తిపై తాకట్టు రుణభారములు** | ఏమీలేవు |
| రిజర్వు ధర | రూ. 55,49,500/- |
| బయానా మొత్తం | రూ. 5.60 లక్షలు |
| బిడ్డు పెంపుదల మొత్తం | రూ. 10,000/- |
| ఇ-వేలం తేది మరియు సమయం | 07.10.2025న ఉ. 10.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు |
| ఆస్తి ఐడి నెం. | **IDIB6747983066** |

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్' యొక్క వెబ్‌సైట్ **(https://www.baanknet.com)** ని సందర్శించాలని కోరబడుచున్నారు. ఇతర ఏదైనా సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220 కి కాల్ చేయవలెను. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు బయానా స్టేటస్ ల కొరకు దయచేసి **support.baanknet@psballiance.com** కి ఇమెయిల్ చేయవలెను. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్స్ కొరకు మరియు వేలం నియమ నిబంధనల కొరకు **https://www.baanknet.com** ని సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణ కొరకు PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన నెం. 8291220220 ని సంప్రదించండి. **బిడ్డర్లు https://www.baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు సెర్చ్ చేసేటప్పుడు పైన పేర్కొన్న **ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించవలసిందిగా కోరబడుచున్నారు.**

**తేది: 16.09.2025** — **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: పీర్జాదిగూడ** — **ఇండియన్ బ్యాంక్**

**క్యూఆర్ కోడ్**

బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in — ఇ-వేలం వెబ్‌సైట్ — డాక్యుమెంట్ (అమ్మకపు నోటీసు చిత్రం)

ఆస్తి లొకేషన్ — ఆస్తి వీడియో — ఆస్తి ఫోటోలు

**సంప్రదించు వ్యక్తులు:**
1. శ్రీ ఎం. సుబ్బా రావ్ (అధీకృత అధికారి పేరు మరియు మొబైల్ నెం. 7995814883)
2. శ్రీ బి. రాజేంద్ర (బ్రాంచ్ మేనేజర్ పేరు మరియు మొబైల్ నెం. 7893482299)

### ICICI Home Finance

**కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

బ్రాంచ్ ఆఫీస్: డి.నం. 4-116/1/307, 3వ అంతస్తు, రాయ్‌చాందని స్క్వేర్, కోకాపేట్, నార్సింగి మున్సిపాలిటీ, హైదరాబాద్; తెలంగాణ-500075
బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్- 500003
బ్రాంచ్ ఆఫీస్: షాప్ నం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్, కర్నూల్-518001

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు కొనుగోలు చేయడానికి ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు. ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | చౌదరి నర్సింలు (రుణగ్రహీత) చౌదరి శృతి (సహ-రుణగ్రహీత) Lan No. LHNDH00001555987 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, కిష్టారెడ్డిపేట్ గ్రామం & జిపి సర్వే నం. 133, ప్లాట్ నం. 104, మొదటి అంతస్తు, ఎఎంకె టవర్స్, ప్లాట్ నం.లు. 15/5, 15/6 పార్ట్ | రూ. 48,78,112/- సెప్టెంబర్ 18, 2025 | రూ. 35,00,000/- / రూ. 3,50,000/- | సెప్టెంబర్ 30, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 07, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 06, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | మొహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ (రుణగ్రహీత) మొహమ్మద్ షర్ఫ్ మొహియుద్దీన్ (సహ-రుణగ్రహీత) సుమైయ బేగం (సహ-రుణగ్రహీతలు) Lan No. LHSEC00001494636/ LHSEC00001494671 | ఫ్లాట్ నం: 501, 5వ అంతస్తు బాబాస్ జీవన్ రెసిడెన్సీ, మున్సిపల్ నం. 12-1-580/5 (ఓల్డ్), మున్సిపల్ నం. 12-1-580/5/501 (న్యూ) సయ్యద్ అలీ గూడ, మెహదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ-500090 | రూ. 32,01,397/- సెప్టెంబర్ 18, 2025 | రూ. 23,00,000/- / రూ. 2,30,000/- | సెప్టెంబర్ 30, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 07, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 06, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | కె కృష్ణం రాజు (రుణగ్రహీత) ప్యాట హేమలత (సహ-రుణగ్రహీత) Lan No. LHKNO00001477497/ LHKNO00001477524 | ఇం.నం. 13-44/1, దేవరకద్ర గ్రామం మరియు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, పిన్‌కోడ్-509 204 | రూ. 31,23,837/- సెప్టెంబర్ 18, 2025 | రూ. 15,00,000/- / రూ. 1,50,000/- | సెప్టెంబర్ 30, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 07, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 06, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 06, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ **(ఇ)** ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 06,2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.

పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.

తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.

అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : సెప్టెంబర్ 21, 2025
ప్రదేశం : సంగారెడ్డి, మెహిదీపట్నం, మహబూబ్‌నగర్

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

## మణ్యవర్ మోహే వెడ్డింగ్ అంబాసిడర్‌గా సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ తమన్నా

హైదరాబాద్,సెప్టెంబర్20(సాక్ష్యం): ఐకానిక్ వెడ్డింగ్ ఫ్యాషన్ బ్రాండ్, భారతదేశ అగ్రశ్రేణి వధూవరుల సౌందర్య నిపుణురాలితో వెడ్డింగ్ సూత్ర ప్లాట్‌ఫారమ్ ద్వారా చేతులు




కలిపింది హైదరాబాద్, ఇండియా %–% భారతదేశపు ఐకానిక్ వెడ్డింగ్ ఫ్యాషన్ బ్రాండ్ మణ్యవర్ మోహే, భారతీయ వెడ్డింగ్ ఇండస్ట్రీలో తొలిసారిగా ప్రారంభించిన మణ్యవర్ మోహే వెడ్డింగ్ అంబాసిడర్ ప్రోగ్రామ్లో భాగంగా ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూస్ నియామకాన్ని గర్వంగా ప్రకటిస్తోంది. వెడ్డింగ్ సూత్ర సహకారంతో ప్రారంభించిన ఈ ప్రోగ్రామ్, నేడు వెడ్డింగ్ రంగాన్ని తీర్చిదిద్దుతున్న అత్యంత స్టైలిష్ మరియు ప్రభావవంతమైన నిపుణులను ఒకచోట చేర్చి సృజనాత్మకత, నాయకత్వం, ఆవిష్కరణలను వేడుక చేసుకుంటుంది. పదేళ్లకు పైగా అనుభవం కలిగిన వధూవర మేకప్ ఆర్టిస్ట్ మరియు ఎడ్యుకేటర్‌గా తమన్నా రూస్, వధూవరుల సౌందర్యాన్ని వ్యక్తిత్వం మరియు శోభను ప్రతిబింబించే కళారూపంగా మార్చడంలో ముందంజలో నిలిచారు. ఈ భాగస్వామ్యంతో, ఆమె మణ్యవర్ మోహేతో కలిసి వెడ్డింగ్ ఫ్యాషన్ మరియు బ్యూటీ రంగాలను కలిపి, భారతీయ వివాహాల్లో స్టైల్ మరియు కథనానికి కొత్త ప్రమాణాలు సృష్టించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ తమన్నా రూస్ తెలిపారు: “మణ్యవర్ మోహే వెడ్డింగ్ అంబాసిడర్‌గా ఎంపిక కావడం నాకు గౌరవంగా ఉంది. మేకప్ ఎప్పుడూ నా కథ చెబే భాష. భారతదేశంలో వివాహ ఫ్యాషన్‌ను నిర్వచించే బ్రాండ్‌తో ఈ కలయిక సరైన అనుసంధానం లాంటిదిగా అనిపిస్తోంది.” ఈ అనుబంధంతో, మణ్యవర్ మోహే మరియు వెడ్డింగ్ సూత్ర, భారతీయ వివాహాల వైభవాన్ని జరుపుకోవడమే కాకుండా, దాని భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సృజనాత్మక స్వరాలను వెలుగులోకి తెస్తూ తమ దృష్టిని మరొక్కసారి రుజువు చేశాయి.

## గీత కార్మికులకు గీత బందును ప్రకటించాలి

చౌటుప్పల్ సెప్టెంబర్ 20 (సాక్ష్యం)
కల్లుగీతవృత్తితో జీవనోపాధి పొందుతున్న గీత కార్మికులను ఆదుకునే విధంగా ప్రభుత్వం గీతన్న బంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలని




కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ అన్నారు శనివారం చౌటుప్పల్ మండలం ఎల్లగిరి వద్ద ఉన్న రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండల కల్లుగీత కార్మిక సంఘం 10వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. గీతన్న బంధు పథకంతో గీతన్నల బ్రతుకులు మారుతాయని ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, ఈ వృత్తితో గీత కార్మికులకు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, ఇంకా ఎందరో అంగ వైకల్యం చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, అంగ వైకల్యులైన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోందని తెలిపారు. వెంటనే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో ఒక నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి గీత సంఘం యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షుడిగా అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా అంతటి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఉష్కాగుల రమేష్ గౌడ్, మల్లెగొని లక్ష్మయ్య గౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్,మారగోని మారయ్య గౌడ్, సహాయ కార్యదర్శులుగా పల్చం అంజయ్య గౌడ్, పొట్ట సాంబశివుడు గౌడ్, కోశాధికారిగా వల్లందాసు సతీష్ గౌడ్ ఏకగ్రీవంగాహొవిన్నికయ్యారు. ఈ మహాసభలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ అధిక సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి కబడ్డీ క్రీడలకు టేకుల సోమారం విద్యార్థుల ఎంపిక



వలిగొండ / సెప్టెంబర్ 20 (సాక్ష్యం): ఈ నెల 19 న మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలలో మండల పరిధిలోని టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పి.అనూష ,బి.సింధు శ్రీ అత్యుత్తమ నైపుణ్యాన్ని కనబరిచి జోనల్ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థినులను ఎంఈఓ సుంకోజు భాస్కర్, టేకులసోమారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకదుర్గ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# హైదరాబాద్‌లో ఇండియన్ బ్యాంక్ ప్రాపర్టీ షో

హైదరాబాద్, సెప్టెంబర్ 20, 2025: ఇండియన్ బ్యాంక్ ఈరోజు హైదరాబాద్‌లో సర్ఫేసి ప్రాపర్టీస్ ప్రదర్శనను నిర్వహించింది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రాపర్టీషను జోనల్ మేనేజర్ కే శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు దారులు అమ్మకం దారులకు వాణిజ్యపరమైన నివాసభ్రమైన గృహాలు అందుబాటులో ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని రకాల సదుపాయాలతో అందుబాటులో తీసుకువచ్చామని వివరించారు. ఈ ప్రదర్శనలో భాగంగా 120 పైగా ప్రాపర్టీస్ ని అందుబాటులో ఉంచామని వాటిని గమనించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను అందుబాటు ధరల్లో అందించేందుకు కృషి చేశామని అన్నారు. అనంతరం జోనల్ మేనేజర్ స్వర్ణ ప్రవ మాట్లాడుతూ బ్యాంకులు కూడా లోన్ సదుపాయం కల్పించే విధంగా అన్ని సౌకర్యాలు అనుమతులు ఉన్నాయని సూచించారు. అసెట్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు అటాచ్ చేసిన ఆస్తుల అమ్మకం ద్వారా ఎన్ పి ఏ లను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థలోకి మల్కాజ్‌గిరి జోన్ జోనల్ మేనేజర్ శ్రీమతి స్వర్ణ ప్రవా, బలమైన ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలను హైలైట్ చేశారు. ఇండియన్ బ్యాంక్ నికర ఎన్ పి ఏ ప్రస్తుతం కేవలం

ఏ లను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థలోకి ఈ ఆస్తి ప్రదర్శన ఇండియన్ బ్యాంక్ యొక్క పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ మరియు




0.19% వద్ద ఉందని ఆమె పేర్కొన్నారు మరియు అసెట్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు అటాచ్ చేసిన ఆస్తుల అమ్మకం ద్వారా ఎన్ పి

కస్టమర్-కేంద్రీకృత చొరవలకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో కొనుగోలుదారులకు ఆస్తులలో పెట్టుబడి

పెట్టడానికి ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది. మల్కాజ్‌గిరి జోన్ జోనల్ మేనేజర్ శ్రీమతి స్వర్ణ ప్రవా, బలమైన ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలను హైలైట్ చేశారు. ఇండియన్ బ్యాంక్ నికర ఎన్ పి ఏ ప్రస్తుతం కేవలం 0.19% వద్ద ఉందని ఆమె పేర్కొన్నారు మరియు అసెట్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు అటాచ్ చేసిన ఆస్తుల అమ్మకం ద్వారా ఎన్ పి ఏ లను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థలోకి ఈ ఆస్తి ప్రదర్శన ఇండియన్ బ్యాంక్ యొక్క పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ మరియు కస్టమర్-కేంద్రీకృత చొరవలకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో కొనుగోలుదారులకు ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ అధికారులు శ్రీ శశి కుమార్, ఏజీఎం , ఎఫ్ జి ఎం ఓ హైదరాబాద్, శ్రీ నిశాంత్ శుక్లా, ఏజీఎం , ఎస్ ఏ ఎం వి హైదరాబాద్, శ్రీ అభిషేక్ రంజన్, డి జెడ్ ఎమ్ , జడ్ ఓ హైదరాబాద్, శ్రీ వాసుదేవ ఎస్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

### ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

చౌటుప్పల్ సెప్టెంబర్ 20 (సాక్ష్యం)
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గాంధీ పార్క్ ఆవరణలో ట్రినిటి పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి హాజరయ్యారు. మహిళలు, విద్యార్థినీలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణలో మహిళలకు ఇష్టమైన పండగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ సంబరాలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ సంబరాలు భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ట్రినిటీ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. గాంధీ పార్కు మైదానం మధ్యలో ఏర్పాటు చేసిన అతిపెద్ద బతుకమ్మ ఆకర్షణగా





నిలిచింది. పండుగను అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, పాఠశాల చైర్మన్ కే వి బి కృష్ణారావు, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయ బృందం, మహిళలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

### వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, స్వామిదాస్

వరంగల్, సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్ ) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పేరుతో వరంగల్ జిల్లాలో కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేయడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కౌన్సిల్ సభ్యులమైన తాము రాష్ట్ర, జాతీయ కౌన్సిల్ సభ్యుల పర్యవేక్షణలో మహాసభ,జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా తాము (జక్కుల విజయ్ కుమార్,బొట్ల స్వామిదాస్)




కార్యదర్శులు జక్కుల విజయకుమార్, బొట్ల స్వామిదాస్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు జిల్లా మూడో మహాసభలు 2025 జూలై 5 న జరిగాయని, అయితే కొందరు జర్నలిస్టు మిత్రులు మళ్ళీ యూనియన్ మహాసభలు జరుపుతున్నాం అంటూ అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. నెలరోజుల పాటు జిల్లావ్యాప్తంగా సభ్యత్వాల నమోదుకు సమయం ఇచ్చి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ కలుపుకొని వివిధ మీడియా ఛానళ్లు, పత్రికల జర్నలిస్టులతో సభ్యత్వాలు నమోదు చేయించి రాష్ట్ర కమిటీ సమక్షంలో పూర్వ కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికయ్యామని, పూర్తిస్థాయి కమిటీని ఎన్నికొని జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సూచనల మేరకు వ్యూహాత్మకంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంలో గతంలో సంఘంలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులు రాష్ట్ర కమిటీ సూచన మేరకు సభ్యత్వాలు నిర్వహించకుండా యూనియన్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ రాజకీయ నాయకులతో కుమ్మక్కై సభ్యత్వాలు చేయించకుండా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా, మహాసభలు నిర్వహించకుండా యూనియన్ కు వ్యతిరేకంగా ఉన్న నాయకులు గత వారం రోజులుగా మళ్ళీ వరంగల్ జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలు చేస్తూ స్థానికంగా ఉండే రాజకీయ నాయకులను, అధికారులను కలుస్తూ జర్నలిస్టులకు మభ్యపెట్టే మాటలు చెబుతూ వివిధ రూపాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ, వరంగల్ ప్రాంతంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొందరు చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఒక ప్రకటన ద్వారా ఖండిస్తూ జూలై 5వ తేదీ 2025 న వరంగల్ జిల్లాలో పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక జరిగినట్లు ప్రకటించారని, ఎవరైనా టీడబ్ల్యూజేఎఫ్ పేరు మీద మళ్ళీ మహాసభలు నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారని వారు తెలిపారు. జిల్లాలో కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము కూడా ఖండిస్తున్నామని, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తుల ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. వరంగల్ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో జులై ఐదు నుంచి పనిచేస్తుందని, తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని, ఈ సంఘం పేరును బద్నాం చేయదలిస్తే చట్ట రీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ ,ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్ సంయుక్త కార్యదర్శులు, భావాండ్లపెల్లి కిరణ్ కుమార్, రాంపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

యాదాద్రి భువనగిరి(సాక్ష్యం): వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ నందు ముందస్తు సంబరాలు చేసుకున్నారు.ముఖ్యఅతిథిగా మండల అధికారి సుంకోజు భాస్కర చారి పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకు నేర్పిన అమ్మ అని అర్థం ప్రపంచంలో ఏ దేశంలో






చేసుకోని పండుగ మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటాం, తీరొక్క పూలను తెచ్చి పేర్చి భక్తితో పూజిస్తాము ప్రతి మహిళ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగ అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ , పడమటి మురళీధర్ రెడ్డి , కొంతం బిక్షపతి , పాలకూర్ల వెంకటేశం స్వామి రాజు, బిమిడి కవిత, జక్క నవీన్, స్వామి రమేష్, రెబ్బ, సాయి తేజ సుదీర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

చండూర్ మేజర్ న్యూస్ ..
స్థానిక సంక్షేమ పాఠశాలలో ఈరోజు బతుకమ్మ ఉత్సవాలను





ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులు అందరూ కలిసి సేకరించిన రకాల పువ్వులతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ గారి ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు 9 రకాల నైవేద్యాలతో బతుకమ్మలను రకరకాల పువ్వులతో పేర్చి బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు నిర్వహిస్తారని మరియు వాటి యొక్క ప్రాముఖ్యతలను వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ గారు, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**చండూరు (సాక్ష్యం).** స్థానిక మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజు బతుకమ్మ సంబరాలు విజయదశమి సందర్భంగా బతుకమ్మను ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ఆధ్వర్యంలో బతుకమ్మ గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా చిన్నారులు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేటట్టుగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు అనంతరం ముఖ్యపాత్రలో ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది

# పలు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**చిట్యాల సెప్టెంబర్ 20(సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్,ఆక్స్ఫర్డ్ పాఠశాల, గ్రీన్ గ్రో పాఠశాల, లిటిల్ ఫ్లవర్ హస్కూల్,లయోలా టెక్నో స్కూల్, జడ్పీ హైస్కూల్ లలో విద్యార్థులు,ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు కలిసి సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. స్థానికులు కూడా హాజరై వేడుకలో పాల్గొని కోలాటం ఆడారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి కి బతుకమ్మ నిదర్శనంగా నిలుస్తోందని ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని బతుకమ్మ ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సుశీల,లయోలా టెక్నో స్కూల్ చైర్మన్ సుందర్,లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ శ్రీధర్,ఆక్స్ఫర్డ్ కరస్పాండెంట్ పెద్ది నరేందర్, గ్రీన్ గ్రో ప్రిన్సిపాల్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,లయోలా టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ జమీరుద్దీన్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ ఉష, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో ఉత్తమ
# ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి విద్యార్థులు




**చిట్యాల సెప్టెంబర్ 20(సాక్ష్యం)బీ** చిట్యాల పట్టణంలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు నకిరేకల్ పట్టణ కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన నియోజకవర్గ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు అండర్ 14 బాలుర విభాగంలో మద్రి కార్తీక్ వాలీబాల్ లో మొదటి బహుమతితో పాటు అండర్ 14 కబడ్డీ విభాగం నల్గొండ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనాడు, అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో శేపూరి విష్ణు,ఆదిత్య జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు ఎంపికైన విద్యార్థులను కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ వెంకట్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పిడి కల్పన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కట్‌పల్లి గ్రామంలో వైద్య శిబిరం



**వలిగొండ/ సెప్టెంబర్ 20 (సాక్ష్యం):** మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో నారి స్వశక్తత్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సాయి శోభ హాజరై గ్రామ ప్రజలు క్యా%శీ%పును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 140 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, వెంకటరమణ, సుకన్య, రాధిక, రాజేష్ ,శిరీష, కృష్ణవేణి ,ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు





**చిట్యాల సెప్టెంబర్ 20 (సాక్ష్యం)బీ** చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామంలో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతా కుమారీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణతొ కోలాటాలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహల్య,కల్పన అంగన్వాడి టీచర్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ విద్యార్థులను అభినందించిన మేడి హరికృష్ణ



**చిట్యాల సెప్టెంబర్ 20(సాక్ష్యం)బీ** క్రీడల్లో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ పేర్కొన్నారు.అండర్ 14 విభాగం జిల్లా స్థాయి వాలీబాల్, అండర్ 17 కబడ్డీ పోటీలకు చిట్యాల ఆక్స్ ఫర్డ్ పాఠశాలకు చెందిన అన్వర్, సాయి ప్రణీత్, చేకూరి శ్రావ్య ఎంపికైన సందర్భంగా హరికృష్ణ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు లింగస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు పేట
# బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



**అల్వాల్ సెప్టెంబర్ 20 (సాక్షం న్యూస్)** అల్వాల్ డివిజన్ పరిధిలోని వెంకట్రావుపేట బస్తీలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ వరుణ్, హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్ బి షేక్, యు బి డి రాజు గార్లతో కలిసి బస్తీలో పర్యటించారు. బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు బోర్వెల్, రోడ్లు, డ్రైనేజీలో మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరారు. స్పందించిన కార్పొరేటర్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో రామానుజం, అమూల్, ముత్తు లక్ష్మి, వాణి, సాగర్, ప్రేమ్, సాజిద్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ
# కలెక్టరేట్‌లో లైంగిక వేధింపులు




**హనుమకొండ ( సాక్ష్యం న్యూస్ ) :** హనుమకొండ కలెక్టరేట్లోని ఓ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినిని అదే సెక్షన్ లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ తన క్యాబిన్ లో కి పిలిచి అసభ్యకరంగా వ్యవహరించాడని ఆరోపిస్తూ బాధిత మహిళ కలెక్టర్ స్నేహ శబరీష్కు ఫిర్యాదు చేయడం జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించింది.వారం కిందట కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఫిర్యాదు అందుకున్న కలెక్టర్ తక్షణమే బదిలీ చేసినట్లు తెలిసింది.

## సదశివపేట్ ఆక్స్ఫర్డ్ హైస్కూల్‌లో
## ఘనంగా బతుకమ్మ సంబరాలు  ఘనంగా వేడుకలు





**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆక్స్ఫర్డ్ స్కూల్లో శనివారం నాడు20.09.25, బతుకమ్మ వేడుకలు నిర్వహించిన ఈ ఉత్సవంలో పిల్లలందరూ తాము తయారు చేసిన బతుకమ్మలతో ,కోలాటం ఆడుతూ పాడుతూ ఆనందంగా జరుపుకున్నారు,చివరగా దసరా పండుగ వేడుకలలో బాగంగా రావణ దహనం చేసి చెడు మీద మంచి విజయాన్ని పిల్లలకు బోధించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ బి.ధరసింగ్ ప్రిన్సిపల్ సంగమేశ్వర్,డైరెక్టర్ కృష్ణ మరియు టీచర్స్ అండ్ స్టూడెంట్స్ ను అభినందించి,సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యుత్ రీ రీడర్స్ ముందస్తు అరెస్ట్



**చిట్యాల సెప్టెంబర్ 20(సాక్ష్యం)బీ** హైదరాబాదులో కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగ భద్రత గురించి నిర్వహిస్తున్న ధర్నాకి వెళ్లకుండా చిట్యాల పోలీసులు చిట్యాల మండల పరిధిలో ఉన్నటువంటి బిల్ రి రిడార్స్ ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా మేం భయపడేది లేదు మా హక్కుల కోసం పోరాటాన్ని చేస్తూనే ఉంటాం మాపై అక్రమ కేసులు పెట్టి మమ్మల్ని భయాందోళనల%ఎబ% గురి చేస్తున్నారు. అయినా సరే ఐక్యమత్యమే మహాబలంగా మేము అందరం కలిసికట్టుగా పోరాడుతూ ఉంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న బత్తుల చంద్రశేఖర్,జడల అనిల్, సిలివేరు బాలకృష్ణ, పాకాల మురళి, వెంకటాచారి, మందల శ్రీకాంత్, చిరబోయిన మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి



**వలిగొండ/ సెప్టెంబర్ 20 (సాక్ష్యం)** సమభావన సంఘాలతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ఐద్వా మండల కార్యదర్శి బూడిద మణెమ్మ, మండల ఉపాధ్యక్షురాలు భూమి మాధవి డిమాండ్ చేశారు. పొద్దుటూరు గ్రామంలో ఐద్వా సమావేశంలో వారు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఇస్తానన్న చీరల విషయంలో కేవలం సమబావ సంఘాలలో సభ్యురాలుగా ఉన్న వాళ్లకు మాత్రమేనని సమభావన సంఘంలో లేని మహిళలను బాధ పెట్టడమేనని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా గజ్జి లలిత, ఉపాధ్యక్షులుగా పలుసం పూలమ్మ, కొయ్యడ లావణ్య, ప్రధాన కార్యదర్శిగా పలుసం లత, సహాయ కార్యదర్శులుగా బత్తుల పద్మ, ముత్యాల పారిజాత, కోశాధికారిగా కోరబోయిన సుమలత, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి దుబ్బ లత, మండల కమిటీ సభ్యురాలు బత్తుల అంజమ్మ, రాజమణి, లక్ష్మమ్మ, పెద్దబోయిన పూలమ్మ, బత్తుల కవిత తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాల్వ పనుల పరిశీలన

**వలిగొండ/ సెప్టెంబర్ 20 (సాక్ష్యం):** మండల పరిధిలోని కంచనపల్లి వద్ద జరుగుతున్న బునాదిగాని కాల్వ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని కాలువ నిర్మాణం పూర్తయితే వేలాది ఎకరాలు సస్యశ్యామలంగా మారుతాయి అని వారన్నారు. బునాదిగాని కాలువ పూర్తిస్థాయి నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి, గాడిపల్లి యాదయ్య, పబ్బు ఎల్లయ్య, నిశాకర్ రెడ్డి, అంజి రెడ్డి, జడిగే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రెహాన్ మృతికి ప్రభుత్వ నిర్లక్షమే కారణం

– హనుమకొండ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్ ) :** గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట కు చెందిన ఎండీ రెహాన్(18) ఇటీవల భద్రకాళి చెరువులో పడి చనిపోయాడు. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ మాజు చీఫ్ విప్ ,హనుమకొండ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం పరామర్శించారు. సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అవినీతికి స్థానిక ఎమ్మెల్యే, స్థానిక మేయర్ పాల్పడుతూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికే భద్రకాళి చెరువు పూడికతీత పనులు మొదలైన దగ్గరి నుంచి ముగ్గురు చెరువులో పడి చనిపోయారని, పాలకులకు ధనార్జన మీద ఉన్న సోయి ప్రజల ప్రాణాలను కాపాడడంలో లేదని విమర్శించారు. రెహాన్ మృతికి కాంగ్రెస్ పాలకులే కారణం అని, వారి నిర్లక్ష్యం, అవినీతే రెహాన్ ప్రాణాలను బలితీసుకుందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ఇంతవరకు పాలకులు, అధికారులు కలవకపోవడం దారుణం అని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ, పార్టీ శ్రేణులు ఉంటామని అన్నారు, న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతి,
# సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ

– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కులం, మతం, బీద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆడపిల్లల మనసుకు దగ్గరగా ఉండే పండగ బతుకమ్మ అని ఈ రోజు కళాశాలలో విద్యార్థునులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎంపీ వెల్లడించారు. విద్యార్థులు కన్న కలలు, సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళితే అది మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మన ఓరుగల్లు మహిళల ధైర్య సాహసాలకు తెగువకు నిలయమని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క – సారక్క, చాకలి ఐలమ్మల వారసులుగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అప్పుడే విజయం వారి సొంతం అవుతుందని అన్నారు. మన వరంగల్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో మహిళలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. మీ భవిష్యత్ మీ చేతిల్లోనే ఉందని, కృషి పట్టుదలతో చదివి మీ కుటుంబానికి, సమాజానికి దేశానికి గర్వకరణం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచంద్రం, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ

విజయవాడ,సెప్టెంబర్20(సాక్ష్యం): మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.

## మద్యం ముడుపుల కుంభకోణం

### షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు సొమ్ము
### చెన్నై,హైదరాబాద్‌లో ముగిసిన సిట్ సోదాలు

అమరావతి,సెప్టెంబర్20(సాక్ష్యం): మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండింటిపై సిట్ దాడులు చేసింది. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు-, ఆడిటర్లను విచారణకు రావాల్సిందిగా నోటీ-సులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు- అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది. 2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టు-బడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

## రాజమండ్రి వాసులకు శుభవార్త

### తిరుపతికి నేరుగా విమానసర్వీస్
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(సాక్ష్యం): రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు- సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ-ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

అమరావతి,సెప్టెంబర్20(సాక్ష్యం): రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లను ప్రభుత్వం చేపట్టింది. కృష్ణా జిల్లా జేసీగా మల్లారపు నవీన్, నెల్లూరు జిల్లా జేసీగా మొగిలి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఏపీజెన్‌కో ఎండీగా ఎస్.నాగలక్ష్మి, స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ఐజీగా అంబేద్కర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జ్‌శాఖ డైరెక్టర్‌గా చామకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పట్టణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్‌గా అమిలినేని భార్గవ్ తేజ, రాష్ట్ర ఖాదీ బోర్డు సీఈవోగా కట్టా సింహాచలం, రీహాబిలిటేషన్, రీసెటిల్‌మెంట్ డైరెక్టర్‌గా పి.ప్రశాంతి, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా ఎ.మల్లికార్జున నియమితులయ్యారు. ప్రస్తుతం పోస్టింగ్‌లు పొందిన అధికారుల స్థానంలో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న వారి నియామకాలకు సంబంధించి విడిగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు.

## భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

### నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ
### ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత

రాయచోటి,సెప్టెంబర్20(సాక్ష్యం): అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

## చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి: డివిబి స్వామి

ఒంగోలు,సెప్టెంబర్20(సాక్ష్యం): పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

### చెత్తపన్ను తొలగించమే కాదు..రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా
### మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

పల్నాడు,సెప్టెంబర్20(సాక్ష్యం): రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.






# ఐదేళ్లపాటు శ్రీవారి సొమ్ముదోపిడీ

- వైకాపతో పాటు ఆనాటి అధికారులకు వాటా
- ఆనాటి ఛైర్మన్ భూమనకు అన్నీ తెలుసు
- మళ్లీ విచారణతోనే నిజాలు వెలుగు చూస్తాయి
- మీడియా సమావేశంలో టిటిడి బోర్టు సభ్యులు భాను ప్రకాశ్

తిరుపతి,సెప్టెంబర్20(సాక్ష్యం): వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.
స్వామి వారి హుండీని వైసీపీలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. గతంలో టీటీడీ నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు వెళ్లాయని ఆరోపించారు. శనివారం తిరుపతి వేదికగా భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో పవిత్రమైన శ్రీవారి హుండీ నుంచి విదేశీ డాలర్లను దొంగతనం చేసిన కేసును తిరిగి విచారణ చేసేందుకు ఏపీ హై కోర్టు సంచలన ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు భానుప్రకాష్ రెడ్డి. లోక్ అదాలత్‌లో రాజీ అయితే ఏపీ హైకోర్టు ఉత్తర్వులతోనే మళ్లీ విచారణ సాధ్యమని చెప్పుకొచ్చారు. శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సీబీసీఐడీ విచారణ చేసి అక్టోబర్ 13వ తేదీలోపు సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో ఉన్నతాధికారులుగా పని చేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని విమర్శించారు. సీబీసీఐడీ సీల్డ్ కవర్ నివేదిక హై కోర్టుకు అందిన వెంటనే కీలకమైన వ్యక్తులు జైలుకెళ్లడం ఖాయమని హెచ్చరించారు. శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో ఇలా దొంగలిస్తే ఉరిశిక్ష విధించారని గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో రోజుకూ రూ.10 నుంచి రూ.12 లక్షల వరకు కొట్టేసేవారని... అలా ఎన్నో సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని... చెన్నై సమాచార కేంద్రంలో ఆస్తులను రాయించుకున్నారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. లోక్ అదాలత్‌ఈ కేసును రాజీ చేయించేశారని చెప్పుకొచ్చారు. పోలీసు శాఖ నుంచి తీవ్రమైన వత్తిడి వల్ల లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటున్నట్లు విజిలెన్స్ నివేదికలో పేర్కొందని గుర్తుచేశారు. ఈ సంఘటన జరిగినప్పుడు కరుణాకర్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నారని తెలిపారు. గోవిందదాసుగా చెప్పుకున్న కరుణాకర్ రెడ్డి అప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అప్పట్లో ఈ కేసు విచారణ చేసిన వ్యక్తి అప్రూవర్‌గా మారారని తెలిపారు. ఆయన సంచలన నిజాలను వెలుగులోకి తీసుకురాబోతున్నారని చెప్పుకొచ్చారు. గతంలో సీసీ టీవీ ఫుటేజ్ మొత్తాన్ని డిలీట్ చేసేశారని ఆరోపించారు. పరకామణిలోనే కాదని... తులాభారంలో కూడా గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు చేతివాటం ప్రదర్శించారని విమర్శించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు పూర్తి అయిపోగానే గత పాలకులకు సహకరించిన వారిని టీటీడీ నుంచి పంపేస్తున్నామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.



## తిరుమల శ్రీవారికే శఠగోపం

### స్వామివారి పరకామణి దోపిడీ
### ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు

అమరావతి,సెప్టెంబర్20(సాక్ష్యం): వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.



# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు.. దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు

విజయవాడ,సెప్టెంబర్20(సాక్ష్యం): అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.



# తార కళాశాలలో బతుకమ్మ సంబరాలు







ఒసదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, వృక్షశాస్త్ర విభాగము మరియు ఇతర విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు నూతన వస్త్రాలను ధరించి వివిధ రకాల పూలతో బతకమును పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. తెలంగాణ రాష్ట్రములోని మహిళలు ప్రత్యేకంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఏర్పడిన తర్వాత బలితమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపినారు.బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ అని ,ఈ పండుగ తెలంగాణ సాంస్కృతికకు ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగను మహిళలు రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతల తో ఈ పండుకొని జరుపుకుంటారని తెలిపినారు .తారా కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులుగా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపక బృందము,





# సృజనాత్మకమైన ఆలోచనలతో మెలగాలి

## – డీఎంఅండ్ హెచ్ ఓ సాంబశివరావు



నర్సంపేట సెప్టెంబర్ 20 ( సాక్ష్యం న్యూస్ ) : విద్యార్థులలో భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. నర్సంపేట లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (బాలికల) నర్సంపేట నందు స్ఫూర్తి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారన్నారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర , ఎం ఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్, అందులో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ , సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచండి.. ప్రకృతిని కాపాడండి..

## – అటవీ శాఖ రేంజర్ రవికిరణ్




నర్సంపేట సెప్టెంబర్ 20 ( సాక్ష్యం న్యూస్ ) : మొక్కలు పెంచండి ప్రకృతిని కాపాడి జీవ మనుగడకు తోడ్పాడలని అటవీ శాఖ రేంజర్ రవికుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో జీవశాస్త్ర బోధికులు సిద్ధ బోయిన స్వరూప విద్యార్థులచే టిష్యూ పేపర్ బౌల్ లో విత్తనాల పెంపకం తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అటవీ శాఖ రేంజర్ అధికారి రవికిరణ్ మాట్లాడుతూ నేటి విద్యార్థి దశలో పిల్లలు రేపటి భావి భారత పౌరులు గా సమాజంలో ఎన్నో ఉన్నత రూపాలలో అభివృద్ధి చెందుతున్నట్టు విత్తనం మొక్క పకృతి ప్రసిద్ధి గా చెంది వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించి ప్రస్తుతం అక్కడక్కడ వర్షాలు భారీగా పడుతూ భూకంప నష్టాల నుండి భూమిని పకృతిని కాపాడడం విత్తనం లక్షణం అని వివరించారు. అట్టి విత్తనం భద్రతగా ఖర్చు లేకుండా వాడి పడేసిన పేపర్ ను బెలూన్ రూపంలో గుండ్రంగా చేసి పీచు మట్టిలో మొక్కను భద్రపరిచి నీరు, గాలి సూర్యరశ్మి సహాయంతో పెంచడం వృక్షముగా మార్చి పకృతి పెరుగుదలకు తోడ్పడే విధంగా చేస్తూ సమాజాభివృద్ధిలో భూగర్భ జలాలు అడవులు పెరుగుదలలో పకృతి మెరుగుదలకి తోడ్పడుచున్న విద్యార్థులను అభినందించారు. ప్రతి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోడియం కాంతారావు సిద్దబోయిన స్వరూప,వాణి భాస్కర్ రాధిక రాజమౌళి రమేష్ రాజేష్ సురేష్ అరుణకుమారి శీలం మల్లయ్య కే స్వామి నిర్మల నర్సంపేట ప్రభుత్వ అటవీశాఖ ఉద్యోగస్తులు వెంకన్న యోగేష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ అధ్యక్షులు సందీప్ అద్వర్యంలో స్వచ్ఛతే సేవా



నర్సంపేట సెప్టెంబర్ 20( సాక్ష్యం న్యూస్ ) : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మరియు జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వాపురం హనుమాన్ టెంపుల్ బూత్ నెంబర్179 నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సర్వాపురం పరిసర ప్రాంతాలలో గల హనుమాన్ టెంపుల్ లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్టణ నాయకులతో కలిసి చీపురు పట్టి హనుమాన్ గుడి ప్రాంగణంలో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారన్నారు. "మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు కొనుగోటి రవీంద్ర చారి, ముత్యాము శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ(యు) నాయకుడు నర్ర ప్రతాప్ సతి వియోగం

## – ఘనంగా నివాళి అర్పించిన పలువురు నాయకులు



వరంగల్ సెప్టెంబర్ 20(సాక్ష్యం న్యూస్ ) : ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న నగర కార్యదర్శి మాలోత్ సాగర్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వంగల రాగసుధ కనకం సంధ్య నాగేల్లి కొమురయ్య కుసుంబ బాబురావు మాస్ సావిత్రి గద్దం నాగార్జున ముక్కెర రామస్వామి కొత్తకొండ రాజమౌళి సింగతి మల్లికార్జున్ తదితర నాయకత్వం పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కామ్రేడ్ నర్ర ప్రతాప్, కుమారుడు భరత్, కూతురు ఇందు లను ఓదార్చారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ అమరజీవి శ్రీమతి నర్ర విద్యులత ఆకస్మికంగా అనారోగ్యంతో మరణించడం కామ్రేడ్ నర్ర ప్రతాప్ కుటుంబానికి పార్టీకి తీరని లోటని పార్టీ ఉద్యమాలకు ఆమె సహకారం మరువలేనిదని ఆమె ఆశయ సాధన కోసం సమ సమాజాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆమె అంత్యక్రియల్లో పార్టీ శ్రేణులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నాచారం డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన వికలాంగులు



ఉప్పల్, సెప్టెంబర్ 20 (సాక్ష్యం)... వికలాంగుల పెన్షన్ 6వేల, వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలకు 4వేల, కండరాల బలహీనత గళ్ళ వారికి 15వేలు పెన్షన్ పెంచాలనిప డిమాండ్ తో ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు.పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదని చెప్పారు.నాచారం వార్డు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ వివెచ్ పి ఎస్ మహా ధర్నా శనివారం ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నాచారం మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తున్నామన్నారు. ‾అనంతరం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కేశవులు, ఎమ్మార్పీఎస్ ఉప్పల్ కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు, నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీ మూర్తి, నాగరాజు, కోరపాక యోగేష్, సునీల్, విహెచ్పిఎస్ అనిల్, సుమన్, సైదులు,కిషన్, సోమశేకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం నూతన ఇన్స్పెక్టర్ ధనుంజయ్ గౌడ్‌ను సన్మానించిన బీజేపీ శ్రేణులు



ఉప్పల్, సెప్టెంబర్ 20 (సాక్ష్యం)... నాచారం పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్స్పెక్టర్ గా భాద్యతలు తీసుకున్న ధనుంజయ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు బిజెపి నాయకులు. మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ , చంద్రమౌళి, రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి, ఎండి. అన్వర్, మొర నర్సింహ రెడ్డి, వేణుగోపాల్, క్రాంతి కుమార్, మంజుల వాణి, అరుణ, పార్వతి మరియు ఇతర నాయకులు ఇన్స్పెక్టర్ను కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# తార్నాక లో ఘనంగా భగవాన్ సత్యసాయి శతవర్ణ జయంతి వేడుకలు





సికింద్రాబాద్, సెప్టెంబర్ 20 (సాక్ష్యం) భగవాన్ శ్రీ సత్యసాయి శతవర్ష జయంతి ఉత్సవాలను తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో సత్యసాయి తార్నాక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని లక్ష రుద్రాక్ష పూజ, ఓంకార సుప్రభాతం, పల్లకి సేవ, అమ్మవా2రికి కుంకుమార్చన, సహస్ర లింగార్చన సహిత రుద్ర హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తార్నాక సమితి కన్వీనర్ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొత్తవారు స్వామివారి అనుగ్రహ పాత్రులు కావడం కోసం 100 జంటలతో సాయి నామస్మరణ జరిపి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి కరుణ కటాక్షాలు ఉ ండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, బి. అశోక్ కుమార్, తులసీరామ్, అప్పారావు, మర్రి కృష్ణారెడ్డి, చంద్రశేఖరప్ప తదితరులు పాల్గొన్నారు.

# భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యలమంచిలి తండా కు చెందిన భూక్యా హరిలాల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు స్వర్గస్తులైనారు ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్ వారి వెంట గుగులోత్ లాల్ సింగ్ మంగీలాల్, భద్రు, భూక్యా లింగ్యా ,ధారావత్ నగేష్ , భూక్యా కోక్యా పూల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### – అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.20 సాక్ష్యం న్యూస్ గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు జిల్లా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశి రామ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించిన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి మహబూబాబాద్ లోమూడు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజు ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు వాటి ఫలితాలు అందేలా ప్రతి ఒక్క అధికారి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఆది కర్మ యోగిల పనిచేయాలని చెప్పి కోరడం జరిగింది. ఆ తర్వాత జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ పురుషోత్తం మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గూడెలను అభివృద్ధి బాటలో నడపాలి ఆ ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని చెప్పి ఈ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు, బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు కోరడం జరిగింది. అనంతరంజిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్, బ్లాక్ లెవల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం అన్ని శాఖల అధికారుల సహాయంతో ఈనెల 22,23, తేదీలలోలో గ్రామస్థాయి లో ట్రైనర్లకు శిక్షణ అందించబడింది. ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ పూనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ఏ టి డి ఓ ఆర్.బాస్కర్, డీపీఎం ఎ.శ్రీకాంత్, సీడీపీఓ నిలోఫర్ అజ్మీ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, డాక్టర్ చటర్జీ, నాగరాజు, బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్, మరియు గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో ఘనంగాముందస్తు బతుకమ్మ సంబరాలు










మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( సాక్ష్యం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హయ్యర్ స్కూల్ క్యాంపస్ నుండి బతుకమ్మలను విద్యార్థినిలు అందంగా పేర్చుకొని ర్యాలీగా బస్టాండ్ సెంటర్ నుండి మినీ స్కూల్ క్యాంపస్ కు చేరుకున్నారు.. విద్యార్థినిలు డిజె పాటలతో నృత్యాలు చేశారు..అనంతరం కరస్పాండెంట్ కాలు నాయక్ మాట్లాడుతూ విజయదశమి పండుగను తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని, ప్రత్యేకంగా విజయదశమి పండుగతో పాటుగా బతుకమ్మ పండుగను మహిళలు భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా కొలుచుకుంటారన్నారు. పూలను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. విజయదశమి ని ఆనందోత్సవాల నడుమ కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని మహిళా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ అఫ్జల్ మాట్లాడుతూ గ్లోబల్ కేరళ మోడల్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నామని, బతుకమ్మ పండుగను మహిళలు ప్రత్యేకంగా పూజించుకుంటారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా విద్యలో కూడా గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు.కరస్పాండెంట్ జరుపుల కాలు నాయక్, డైరెక్టర్ ఎస్.కె అఫ్జల్,ప్రిన్సిపాల్ బెన్నీ థామస్,బిజ్జు జోసెఫ్, టీచర్ లు సురేష్, సనూప్ జోసెఫ్,ఎస్.కె సుభాన్, రామారావు, శ్రావణి, అప్సర, హరీతా, వర్షిత, శ్రీలక్ష్మి, నాగయ్య, ఉమా,మినీ బెన్నీ, స్వప్న,మైథిలి, షహీన్, సీమ, సన,సురేష్ ,మోమిన్, యాకుబ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# స్త్రీశక్తి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ

### – బతుకమ్మ భావి తరాలకు అందించే గొప్ప సంస్కృతి – బతుకమ్మ పాటలు పుస్తకం ఆవిష్కరించిన హరీష్ రావు



సిద్ధిపేట, సెప్టెంబర్ 20( సాక్ష్యం న్యూస్ ) బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఒడిసి పట్టి భావి తరాలకు అందించే గొప్ప వారసత్వమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్ధిపేటలో ఉపాధ్యాయురాలు లక్కీరెడ్డి విజయ రచించిన బతుకమ్మ పాటల పుస్తకంను ఆవిష్కరిస్తూ హరీష్ రావు మాట్లాడుతూ బొడ్డెమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగలో పూల సంబురం, ఐక్యత, స్త్రీ శక్తి ప్రతిబింబిస్తాయని అన్నారు.సాంకేతికత పెరుగుతున్న ఈ కాలంలో పుస్తకాల్లో పాడే సంస్కృతి నెమ్మదిగా దూరమవుతున్నా, బతుకమ్మ పాటలను పుస్తక రూపంలో భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ పాటలు సాహిత్య, సాంస్కృతిక ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు. ఉపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ, బతుకమ్మలో ఉపయోగించే పూల విశిష్టత, నైవేద్యాల ప్రత్యేకతలను పాటల రూపంలో అందించామన్నారు. ఈ పుస్తకం ఆడపడుచుల అండగా ఎల్లప్పుడూ నిలిచే హరీష్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించబడటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండం కవిత, తడిసిన రమాదేవి, పురమాండ సుజాత, మంకాల నాగరాణి, జిడిగం ప్రసన్న, చిలివేణి ఉమా, కళాకారిణి భవాని, నాయకురాళ్ళు అనిత, స్వప్న, సుజాత, రమా తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ ఉత్పత్తిలో రాష్ట్రంలోనే సిద్దిపేట నెంబర్‌వన్‌గా ఉండాలి

### – త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం
### – పామాయిల్ పంటతో రైతులకు అధిక ఆదాయం – మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను రైతులు పండించాలి



నంగునూరు సెప్టెంబర్ 20( సాక్ష్యం న్యూస్ ) ఆయిల్ ఫామ్ పంట సాగులో సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని నర్మెట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను వేసుకోవాలన్నారు పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుంది కావున రైతులందరూ పామాయిల్ పంటలు వేసుకోవాలన్నారు ఈ పామాయిల్ పంటలో అంతర్ పంట గా కోకో జాజి మెకాడమీ లాంటి పంటలు కూడా వేసుకోవచ్చు అన్నారు ఈ ఫ్యాక్టరీలో ప్రాసెసింగ్ తో పాటు వంట చేసుకునే విధంగా ఆయిల్ తయారయ్యే విధానం కూడా ఇక్కడ చేయడం జరుగుతుందన్నారు దేశంలోనే మొదటిసారి ఆధునాతన టెక్నాలజీ తో నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు భవిష్యత్తులో నర్మెట ఫ్యాక్టరీలో ఆయిల్ ఫామ్ కు నిర్ణయించిన ధర అంతట వర్తింప చేసే విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు ఖమ్మం ఫ్యాక్టరీలో కూడా రిఫండ్ ఆయిల్ చేసే విధానం లేదన్నారు నర్మటలో నిర్మిస్తున్న ఫ్యాక్టరీలో రిఫండ్ ఆయిల్ తయారుచేసే ఆధునిక టెక్నాలజీ ఉందని అన్నారు నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సంతకం ఆయిల్ ఫామ్ పనుల కోసం పెట్టడం జరిగిందన్నారు ఫ్యాక్టరీ పనులు పూర్తి అయినా తర్వాత అధికారులు సమాచారం ఇస్తే లక్ష మందితో మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి డిప్యూటీ కలెక్టర్ గరీమ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి తో పాటు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో నకిలీ డాక్టర్ల దందా బలంగా కొనసాగుతోంది



నారాయణఖేడ్ సెప్టెంబర్ 20( సాక్ష్యం న్యూస్ ) రిపోర్టర్ షేక్ ఫయాజ్ సంగారెడ్డి జిల్లా మానూర్ మండలం షెల్గిర గ్రామంలో నకిలీ డాక్టర్ నిర్లక్ష్య వైద్యం ప్రాణం తీశాడు. వివరాల్లోకి వెళ్తేశనివారం షెల్గిర గ్రామానికి చెందిన ప్రశాంత్ (14) అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానికంగా నకిలీ డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చాడు. ఇంజక్షన్ వికటించడంతో ప్రశాంత్ ప్రాణాలు కోల్పోయాడు.ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ వ్యక్తి పదో తరగతి కూడా పూర్తి చేయలేదు. అయినప్పటికీ గ్లూకోస్ పెట్టడం, ఇంజక్షన్లు ఇవ్వడం, అవసరమైనప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నట్లు చూపించి గ్రామీణ ప్రజల వద్ద నుండి డబ్బులు గుంజుతున్నాడు. ఈ దందాకు స్థానిక రాజకీయ మద్దతు ఉండటంతో అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఇది ఒక్క సంఘటన మాత్రమే కాదు. నాగలిగిద్ద గ్రామంలో కూడా విద్యార్హతలేని వ్యక్తులు ల్యాబ్ నడుపుతున్నారు. నకిలీ బ్లడ్ టెస్ట్ చేసి, రోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ రిఫర్ల పేరుతో డబ్బులు దోచుకుంటున్నారు. అంతేకాక, ఎక్కువ మోతాదులో ఇంజక్షన్లు ఇచ్చి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో నిర్భందంగా కొనసాగుతున్న ఈ నకిలీ వైద్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా మస శివరాత్రి వేడుకలు





సదాశివపేట సాక్షి న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలోస్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగాత్ సమాజం వారి ఆధ్వర్యంలో మాస శివరాత్రి వేసమాజ సభ్యులు మహిళలు పూజలో పాల్గొన్నారు అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్ధికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింల, నాగు, మరియు మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ, పల్లవి సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి,మహాలక్ష్మి, శ్రీదేవి శివకల లలిత సమాజ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొడ్డెమ్మను నిమజ్జనం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్) సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా బొడ్డెమ్మను తొమ్మిది రోజులపాటు పూజలు చేసి నిమజ్జనం చేశారు.మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సీతారాంపురం కాలనీలో పెండ్లి కానీ ఆడపడుచులు బొడ్డేమను ఘనంగా నిర్వహించి, కొండ సముద్రంలోనే నిమజ్జనం చేశారు. ఈ బొడ్డెమ్మను ఆడిన తర్వాత బతుకమ్మ సంబరాలను మహిళలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా సీతారాంపురం కాలనీవాసులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా ఆటపాటలతో పూలను పూజించే రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను తయారుచేసి సాంప్రదాయ సాంస్కృతి నృత్యాలతో సంబరాలు జరుపుకుంటాం.ఈ కార్యక్రమంలో మక్కా విజయ, రాజేశ్వరి, సత్యవతి, లక్ష్మి, శ్రీలత, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ క్యాంపు

### – వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్ పార్వతి స్త్రీల ప్రత్యేక వ్యాధి నిపుణులు ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్పెషల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొర్రూర్ డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ పార్వతి స్త్రీల కు వచ్చే గర్భ సంచి కాన్సర్, రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగింది. అదేవిదంగా స్త్రీల కు వచ్చే వ్యాధులపై అవగాహన బిపి, షుగర్, రక్త హీనత ఉన్న వారికి చూసి మందులు పంపిణి చేయడం జరిగిందని, ఈ శిబిరం లో మొత్తం 90 మందిని పరీక్షించారని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సౌజన్య, డాక్టర్ వెంకన్న, డాక్టర్ పూజిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, సూపెర్వైసోర్స్ కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి కుమారి, మాధవి, స్టాఫ్ నర్స్ సుజాత, రత్నకుమారి,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంఎస్ కళ్యాణి, స్వప్న, హరిశ, ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఆసియా,శ్రీజ తదితరులు పాల్గొన్నారు...






## వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్

భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు.శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్గానిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

# సూర్యకుమార్ బ్యాటింగ్‌కు ఎందుకు రాలేదు?

భారత్ – ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్‌లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్ ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు.భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు.ఓపెనర్లు అభిషేక్ శర్మ – శుభ్‌మాన్ గిల్ నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది.మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60–1.15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. అయితే, అక్షర్ పటేల్ (13 బంతుల్లో 26) తిలక్ వర్మ (18 బంతుల్లో 29) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు.సంజు శాంసన్ మరో ఎండ్‌లో గోడలా నిలబెట్టాడు (అతను 44 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్యాచ్‌ను వదిలేశారు), హాఫ్ సెంచరీ చేశాడు. జట్టు 180o స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 18వ ఓవర్‌లో 56 పరుగులు చేసిన తర్వాత అతను నిష్క్రమించాడు.




# పాకిస్థాన్‌తో మాకు పోటీనే లేదు

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి పాకిస్థాన్ జట్టు గాలి తీసేసాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసిన టీమిండియా ఏకపక్ష విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా భారత్ తమ నిరసనను తెలియజేసింది.అంతేకాకుండా ఈ విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితమిస్తున్నట్లు కెప్టెన్ సూర్య ప్రకటించాడు. పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు కూడా అండగా ఉంటామని చెబుతూ వారికి సంఘీభావం తెలియజేశాడు. దేశం కంటే క్రీడాస్ఫూర్తి తమకు ఎక్కువ కాదని స్పష్టం చేశాడు.శుక్రవారం ఒమన్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్థాన్‌తో ఆదివారం(సెప్టెంబర్ 21) జరగనున్న సూపర్ 4 మ్యాచ్ గురించి ప్రశ్నించగా.. తనదైనశైలిలో బదులిచ్చాడు. పాకిస్థాన్‌తో తమకు పోటీనే లేదని, అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఈ మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా హాయిగా నిద్రపోతామని తెలిపాడు.'మేం పోటీ గురించి మాట్లాడుతాం. మీరు ఏ పోటీ గురించి అడుగుతున్నారో నాకు తెలియదు. మైదానంలోకి వెళ్లిన తర్వాత స్టేడియం నిండిపోయిందనే విషయాన్ని గ్రహిస్తాను. నా జట్టులోని ప్రతీ ఒక్కరికి అభిమానులను అలరించే సమయం ఆసన్నమైందని చెబుతాను. చాలా మంది మ్యాచ్ చూడటానికి వచ్చారు. కాబట్టి వారిని మనం అలరించాలి. మనం మంచి క్రికెట్ ఆడుదామంటాను. ఇంతకు మించి ఏ విషయం గురించి ఎక్కువగా ఆలోచించం అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో బయటి నుంచి వచ్చే ఒత్తిడిని ఎలా తట్టుకుంటారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. సూర్య తనదైన శైలిలో బదులిచ్చాడు. మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్ చేసి హాయిగా నిద్రపోతే ఎలాంటి ఒత్తిడి ఉండదన్నాడు. అయితే ఇది చెప్పినంత సులువు కాదని తెలిపాడు. 'ఏం చేస్తాం.. గదిలోకి వెళ్లి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పడుకోవాలి. అదే ఉత్తమ మార్గం. కానీ ఇది చెప్పినంత సులువు కాదు. ఎందుకంటే మిమ్మల్ని చాలా మంది స్నేహితులు కలుస్తారు. డిన్నర్ కోసం బయటకు వెళ్తారు. మ్యాచ్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడే ఆటగాళ్లు కూడా చుట్టూనేఉంటారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

## గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్

ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్–ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్–ఆఫ్–లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది.పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్



బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ– 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు.ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.

## విధ్వంసం సృష్టించిన ఆసీస్ బ్యాటర్లు

భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో చేదు అనుభవం ఎదురైంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మహిళల జట్టు ఏకంగా 412 పరుగులు చేసి, భారత బౌలర్లపై భారీగా ఆధిపత్యం చెలాయించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో భారత్‌పై ఒక జట్టు



400 పరుగుల మార్కును దాటడం ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు నిస్సహాయంగా మారారు. ముఖ్యంగా, బేత్ మూనీ తన తుఫాన్ బ్యాటింగ్‌తో కేవలం 138 పరుగులు చేసింది. ఆమెతో పాటు జార్జియా వాల్ (81), ఎలిస్ పెర్రీ (68) కూడా హాఫ్ సెంచరీలు సాధించి జట్టు భారీ స్కోరుకు సహాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏకంగా 60 ఫోర్లు, 5 సిక్సులు బాదారు. కేవలం బౌండరీల నుంచే వారు 270 పరుగులు రాబట్టారు.మహిళల వన్డే క్రికెట్‌లో ఇప్పటివరకు ఏ జట్టు కూడా భారత్‌పై 400 పరుగులు చేయలేదు. ఈ రికార్డు కూడా ఆస్ట్రేలియా పేరిటే ఉంది. గతంలో 2024లో భారత్‌పై ఆస్ట్రేలియా 371 పరుగులు చేసింది, ఆ మ్యాచ్‌లో వారు 122 పరుగుల భారీ తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు ఆ రికార్డును ఆస్ట్రేలియా జట్టు తానే అధిగమించి, 412 పరుగులు చేసి కొత్త రికార్డు సృష్టించింది. ఇది ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారత్‌పై వన్డే క్రికెట్‌లో అత్యధిక స్కోరు చేసిన టాప్ 4 జట్లలో ఆస్ట్రేలియానే ఉంది. భారత బౌలర్లు ఈ మ్యాచ్‌లో చాలా నిరాశపరిచారు. అరుంధతి రెడ్డి 3 వికెట్లు తీసినప్పటికీ, ఆమె 86 పరుగులు ఇచ్చింది. రేణుక ఠాకూర్, దీప్తి శర్మ చెరో రెండు వికెట్లు తీసుకోగా, క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా ఒక్కో వికెట్ పడగొట్టారు. స్నేహ్ రాణా, దీప్తి శర్మ మినహా మిగతా భారత బౌ



లర్లందరూ ఓవర్‌కు 8కి పైగా ఎకానమీ రేట్‌తో పరుగులు సమర్పించుకున్నారు. ఈ పేలవ ప్రదర్శన భారత్‌కు పెద్ద సవాలుగా నిలిచింది. కాగా సొంతగడ్డపై ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా పింక్ జెర్సీలో బరిలోకి దిగింది. ఇప్పటికే ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలవడంతో మూడో వన్డే సిరీస్ డిసైడర్‌గా మారింది. న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకోగా.. టీమిండియా ఫీల్డింగ్‌కు దిగింది. అయితే టీమిండియా రెగ్యూలర్ బ్లూ జెర్సీలో కాకుండా పింక్ జెర్సీలో ఆడుతోంది.మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ఆసీస్‌తో ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా పింక్ జెర్సీలో బరిలోకి దిగింది. ఈ మేరకు బీసీసీఐ ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు పేసర్ స్నేహ్ రాణా బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ చర్యల గురించి మాట్లాడారు. 'ప్రతిరోజు మనం ఊహించని పరిస్థితుల కోసం శిక్షణ తీసుకుంటాం. అందుకు ఈ జెర్సీ మీరు సిద్ధంగా ఉండాలని గుర్తుచేస్తుంది. రొమ్ముల స్వీయ పరీక్షను నెలవారీ అలవాటుగా చేసుకుని, రొమ్ము క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం.'అని హర్మన్ ప్రీత్ కౌర్ పిలుపునిచ్చింది.'ఈ పింక్ జెర్సీ కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు. ఇది ప్రాణాలను కాపాడుకునే అలవాటును చేసుకోవాలని సూచిస్తుంది. రొమ్ము క్యాన్సర్‌కు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం. జీవితాన్ని నిలబెట్టుకుందాం' అని స్నేహ్ రాణా పేర్కొంది.

## ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం


పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్– అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్సే చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు. 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లాం. అప్పుడు



వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. నేను నా సీట్‌లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు?' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రి అయ్యావు?' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి"అయితే అప్పుడే రజాక్ అక్కడ దొరికే కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ గురించి నాకు చెప్పాడు. వెంటనే నేను 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా?' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ వివరించాడు. నెలకింద ఇర్ఫాన్ మాట్లాడిన ఈ మాటలకు అఫ్రిదీ తాజాగా కౌంటర్ ఇచ్చాడు. అతడిపై ఫైర్ అయ్యాడు. ఎవరైనా వ్యక్తి వెనకాల ఏదైనా మాట్లాడడం ఈజీనే, కానీ ఫేస్ టు ఫేస్ మాట్లాడాలని అన్నాడు. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను. ఓ వ్యక్తి గురించి అతడి వెనకాల ఎవరైనా ఏదైనా మాట్లాడుతారు. కానీ, నా ముందు సూటిగా మాట్లాడే వాళ్లనే ఎదుర్కొనేందుకు ఇష్టపడతాను. అప్పుడే అది ఆసక్తిగా ఉంటుంది. అలాంటి వాటికి నేను కూడా గట్టిగానే సమాధానం ఇవ్వగలుగుతాను" అని పాక్ టీవీ ఛానెల్ డిబేట్‌లో అఫ్రిదీ వ్యాఖ్యానించాడు. అలాగే తమ మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని, రజాక్ కూడా ఇర్ఫాన్ చెప్పినదాన్ని ఖండించాడని అఫ్రిదీ చెప్పాడు.

## నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సందర్భంగా 'శివ' 4K డాల్బీఆట్మాస్ రీ-రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన కింగ్ నాగార్జున- నవంబర్ 14న థియేటర్లలో రిలీజ్

1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో



నిర్మాతలు అక్కినేని వెంకట్ & సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ' & 'ఆఫ్టర్ శివ' గా రీడిఫైన్ చేసిన శివ గ్రేటెస్ట్ ఇండియన్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. నాగార్జున మాట్లాడుతూ.. నాన్నగారు ఎప్పుడూ సినిమాకి తరాలకు మించి జీవించే శక్తి ఉందని నమ్మారు. శివ అలాంటి ఒక చిత్రం. నవంబర్ 14న 'శివ' పూర్తిగా కొత్త అవాతర్ లో 4K డాల్బీ అట్మాస్‌తో మళ్ళీ బిగ్ స్క్రీన్ పైకి తీసుకురావడం కథలను ఎప్పటికీ సజీవంగా ఉంచాలనే నాన్న గారి కలకు నివాళి.

రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కల్ట్ క్లాసిక్ 'శివ' మళ్లీ బిగ్ స్క్రీన్ అదరగొట్టడానికి సిద్ధమైంది. ఈసారి అద్భుతమైన 4K విజువల్స్ తో పాటు, ఇప్పటి వరకు ఏ రీ-రిలీజ్ సినిమాకు లేని విధంగా, డాల్బీ ఆట్మాస్ సౌండ్‌తో ప్రేక్షకులను అలరించబోతోంది. మోనో మిక్స్‌లో ఉన్న శివ సౌండ్‌ను అత్యాధునిక AI టెక్నాలజీతో రీ-మాస్టర్ చేసి, అడ్వాన్స్ డాల్బీ ఆట్మాస్‌లోకి మార్చారు. 'శివ' ప్రత్యేకత అప్పుడు తన టైమ్స్ లోని సాంప్రదాయాలను ధైర్యంగా చెరిపేసిన విధానం మాత్రమే కాదు, అప్పట్లోనే చేసిన అత్యాధునిక సౌండ్ డిజైన్ లోనూ ఉంది. ఇప్పుడు రీ-రిలీజ్‌లో తీసుకొచ్చిన టెక్నాలజీ అప్‌గ్రేడ్స్‌తో ఈ సినిమా మరో కొత్త అనుభవాన్ని అందించబోతోంది. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ..ఈ సారి ప్రేక్షకులు ఇంతకుముందు ఎప్పుడూ వినని విధంగా, పూర్తిగా కొత్త అనుభూతిని పొందుతారు. ఆ అనుభవాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాను. శివ 4K డాల్బీ ఆట్మాస్ నవంబర్ 14 నుండి థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా లాంచ్ చేసిన సంజీవని ప్రొడక్షన్స్ 'ఇట్లు మీ ఎదవ' యూత్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్

త్రినాధ్ కతారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో



సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తున్నారు. మన తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇట్లు మీ ఎదవ'అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ.. 'ఇట్లు మీ ఎదవ' గ్లింప్స్ చూశాను, చాలా బావుంది. చాలా ఫన్నీగా వుంది. ప్రతి అబ్బాయికి ఈ టైటిల్ చిన్నప్పటి నుంచి కెరీర్ లో సెటిల్ అయిన తర్వాత కూడా అలాగే వుంటుంది, అలాంటి టైటిల్ పెట్టారు అంటూ నవ్వుకున్నారు. ఇది మంచి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్, చూడటానికి చాలా బావుంది. 'ఇట్లు మీ ఎదవ' టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకు రావలని కోరుకుంటున్నాను అంటూ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు R P పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. ఇటీవల నాలుగు ఇంటర్నేషనల్ అవార్డ్స్ సాధించిన జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్ SB ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు, సాయి అభ్యాంకర్, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' నుంచి సెకండ్ గేర్ బాగుండు పో రిలీజ్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు'అద్భుత



మైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్ గా రిలీజైన ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ సెకండ్ గేర్ బాగుండు పో సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథన్ తను ప్రేమించిన అమ్మాయి ఛాయిస్ ని రెస్పెక్ట్ చేస్తూ తన లవ్ ఫీలింగ్స్ ని ప్రజెంట్ చేసే ఈ సాంగ్ ని సాయి అభ్యాంకర్ హార్ట్ టచ్చింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సంజిత్, సాయి అభ్యాంకర్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం మనసుని హత్తుకునేలా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్, లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్. భరత్ విక్రమన్ ఎడిటర్. ఈ దీపావళికి డ్యూడ్ కలర్‌ఫుల్, మ్యూజిక్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది.

## 25 వరకు ఉంటామో పోతామో

పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే దీనిపై వరుస పోస్ట్‌లతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్ గురించి తన స్టైల్‌లో పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. ఓజీ' హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉంది. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత




పరిస్థితి ఏంటో?. మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను..' అంటూ పవన్‌ను తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు. దర్శకుడిని ట్యాగ్ చేస్తూ ఓజీ ఓ అద్భుతం అని సిద్ధూ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులో పవన్ పాడిన జపనీస్ పాటను విడుదల చేసింది. చిన్నప్పుడు నా గురువు చెప్పిన హైకూ చెప్తాను విను. వాషి యో వాషి.. అంటూ పవన్ చెప్పిన ఈ జపనీస్ హైకూ ఆకట్టుకుంది.

## ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ- పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో



తెరెకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు-



బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్ గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

## ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో




ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు

ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.



## హాలీవుడ్ లోకి టాలీవుడ్ దర్శక, నిర్మాత సత్యారెడ్డి

తెలుగు, తమిళ, హిందీ చిత్ర పరిశ్రమలలో సుదీర్ఘ అనుభవం ఉన్న దర్శక, నిర్మాత సత్యారెడ్డి తాజాగా ఓ భారీ బడ్జెట్ చిత్రంతో హాలీవుడ్ లోకి ప్రవేశించేందుకు సంసిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా పాన్ వరల్డ్ సినిమాస్ అనే పేరుతో ఓ బ్యానర్ ను కూడా రిజిస్టర్ చేశారు. హాలీవుడ్ స్థాయి లో నిర్మించే ఈ సినిమా కి అన్ని భాషల్లో "కింగ్ బుద్ధ " అనే టైటిల్ కన్ఫామ్ చేసినట్లు తెలిసింది.దాదాపు



పాతికేళ్ల క్రితం "సర్దార్ చిన్నపరెడ్డి" చిత్రంతో సినీ జీవితాన్ని ఆరంభించిన ఆయన "ప్రేమికుల రోజు", హీరో కునాల్ తో "కుర్రకారు", "రంగుల కళ", "శంకర్ దాదా జిందాబాద్" ఫేమ్ కరిష్మా కోటక్ తో పాటు ;పలువురు ప్రముఖ హీరో, హీరోయిన్ల తో 55 చిత్రాలకు దర్శక, నిర్మాత, హీరో గా వ్యవహరించి తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఓ వైపు దర్శక, నిర్మాతగా, నటుడిగా తన అభిరుచిని చాటుకుంటూనే నిర్మాతల మండలిలో కూడా కీలకంగా వ్యవహరిస్తుంటారు. 2016 లో తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రొడ్యూసర్ సెక్టార్ చైర్మన్ గా కూడా ఎన్నుకోబడ్డారు. ఇదిలావుండగా....ఆ మధ్య .వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ తో "ఉక్కు సత్యాగ్రహం" అనే చిత్రం నిర్మించి ప్రపంచంలోని పలు భాషల్లోకి అనువదించారు.. ఈ చిత్ర నిర్మాణంలో అనేకమంది రష్యా,అమెరికా కి చెందిన హాలీవుడ్ యాక్టర్లతో పనిచేస్తున్నప్పుడు నెక్స్ట్ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయిలో చేయాలనీ అప్పుడే నిర్ణయించుకున్నట్టు తెలిసింది.

"ఉక్కు సత్యాగ్రహం" చిత్రకథలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి టెక్నికల్ సహాయం చేసిన రష్యన్లను కలిసే ముందు అప్పట్లో గద్దర్ ఆదేశాల మేరకు, ఆయన ఇచ్చిన ప్రేరణతో బుద్ధిజం పైన హాలీవుడ్లో ఓసినిమాను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. ఈ సంధర్భంగా సత్యారెడ్డి స్పందిస్తూ, ఈ తాజా చిత్రం షూటింగ్ లోకేషన్ల కోసం ఇప్పటికే అమెరికా, చైనా, టిబెట్, నేపాల్, థాయ్ లాండ్, ,సింగపూర్, మలేషియా తదితర దేశాలు పర్యటించామని చెప్పారు. ప్రస్తుతం చిత్ర నటీనటులు సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోందని, త్వరలో అమెరికా లో ప్రముఖుల సమక్షంలో చిత్ర పోస్టర్ లాంచ్ తో పాటు అన్ని వివరాలు ప్రకటిస్తానని తెలిపారు..


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756